హైదరాబాద్ వార్త



## భోలక్‌పూర్‌లో ఐరన్ బాక్స్ పేలుడు

ధర్నాచౌక్, ఆగస్టు 19, ప్రభాతవార్త: భోలక్‌పూర్‌లోని ఒక ఐరన్ స్క్రాబ్ దుకాణంలో బాక్స్ మూత తీస్తుండగా ప్రేలుడు సంభవించి, వ్యక్తికి తీవ్ర గాయాలయిన ఘటన శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భోలక్‌పూర్‌లోని అంజుమాన్ స్కూల్ వద్ద ఐరన్ స్క్రాబ్ దుకాణంలో మహ్మద్ సిరాజ్(45) పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో రోజూ మాదిరిగానే శనివారం సిరాజ్ దుకాణంలో పనిచేస్తూ ఒక ఐరన్ బాక్స్ మూత కట్టర్ సాయంతో తీస్తూ ఉండగా ఒక్కసారిగా ఆ బాక్స్‌లో ఉన్న రసాయనాలు పేలి, సిరాజ్ ఎగిరి పడ్డాడు. మంటలతో తీవ్రంగా గాయపడిన సిరాజ్ కేకలు వేయటంతో స్థానికులు, అక్కడే ఉన్న మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్ తదితరులు సిరాజ్‌పై బట్టలు కప్పి మంటలు ఆర్పారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆయనను గాంధీ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 70శాతం కాలటంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ గౌసుద్దీన్ ఘటనా స్థలి చేరుకుని సిరాజ్ కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ముషీరాబాద్ సీఐ జహంగీర్ యాదవ్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

## నేడు ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

దుండిగల్, ఆగస్టు 19 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలో కొలువైన శ్రీశ్రీశ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయం వద్ద అదివారం శ్రీచక్రసహిత ధ్వజ స్థంభం ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించ నున్న ఆలయకమిటి సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేదమంత్రోచ్ఛ రణల మధ్య అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# 40 నిమిషాల జర్నీ.. ఇప్పుడు 5 నిమిషాల్లోనే..

### అబ్బుర పరుస్తోన్న స్టీల్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కెటిఆర్ ● స్టీల్ బ్రిడ్జికి నాయిని పేరు

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త : నగరంలో కొత్త ఫ్లై ఓవర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందిరా పార్క్ నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడిజని శనివారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. 2.25 కిలోమీటర్లు ఉన్న ఫోర్‌లైన్ స్టీల్ బ్రిడ్జికి మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టారు. వంతెన నిర్మాణానికి సుమారు 450 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించారు. ఒకప్పుడు లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి వీఎస్‌టీ వెళ్లడానికి ఏకంగా 40 నిమిషాలు పట్టేది. కానీ ఇప్పుడీ బ్రిడ్జి అందు బాటులోకి రావడంతో కేవలం 5 నుంచి 10 నిమిషాల్లోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. ముఖ్యంగా వీఎస్‌టీ జంక్షన్, ఆర్టీసి క్రాస్‌రోడ్స్, అశోక్‌నగర్, ఇందిరాపార్కు క్రాస్‌రోడ్డులో ట్రాఫిక్ కష్టాలకు చెక్‌పడింది. స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్‌అలీ, ఎంపి కె.కేశవరావు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.



స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో మంత్రి కెటిఆర్, నగర మేయర్, ఎమ్మెల్యే

**పోటాపోటీగా ఫ్లెక్సీలు.. బిఆర్ఎస్ నేతల హంగామా..**

స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం కార్యక్రమం వద్ద బిఆర్ఎస్ నేతల హంగామా అంతా ఇంతా కాదు. ఇందిరాపార్కు నుండి వీఎస్టీ మార్గంలో అధికార పార్టీ నేతలు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పరస్పర నినాదాలతో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, నాయిని నర్సింహారెడ్డి అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎన్ శ్రీనివాస్‌లు బల ప్రదర్శనకు దిగారు. మరో వైపు పక్క నియోజకవర్గమైన అంబర్‌పేట నుండి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కూడా తన అనుచరులతో పాల్గొన్నారు. కాగా, మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ఇందిరాపార్కు ప్రధాన రోడ్డు మార్గం మూసివేయడంతో వాహనదారులు తీవ్ర అవస్థలకు గురయ్యారు.

# నకిలీ ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

### ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాన్స్‌జెండర్ల బెగ్గింగ్ మాఫియా



అరెస్టైన నకిలీ ట్రాన్స్‌జెండర్లు

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త : నకిలీ ట్రాన్స్‌జెండర్ల బెగ్గింగ్ మాఫియాలో కొత్తకోణం వెలుగులో వచ్చింది. కొంతమంది ట్రాన్స్‌జెండర్ల వేషం వేసుకొని నగరంలోని సెంటర్లలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులను బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. మగవాళ్లే ట్రాన్స్‌జెండర్లగా వేషం వేసుకొని ముఠాగా ఏర్పాడి వసూళ్లకు పాల్పడుతున్నారు. రాజేష్, అనితలు కలిసి నకిలీ ట్రాంజెండర్లను తయారు చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. రాజేష్‌యాదవ్‌ల దగ్గర వంద మందికి పైగా నకిలీ ట్రాన్స్‌జెండర్..ఉదయం నుంచి సాయంత్రం వరకు చౌరస్తాలో బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. సాయంత్రం కాగానే కాలనీలు, కమర్షియల్ ఏరియాలోకి వెళ్లి బెదిరింపులకు పాల్పడి దోపిడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

**మగవాళ్లే..** మహిళలు, ట్రాన్స్‌జెండర్‌గా అవతారం ఎత్తినట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్, గంజాయినీ నకిలీ ట్రాన్స్‌జెండర్లు రవాణా చేస్తున్నారు. ముఠా నాయకులు అనిత, రాజేష్‌యాదవ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 19 మంది నకిలీ ట్రాన్స్ జెండర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి జైలుకు తరలించారు. ఇదే ఇష్యూపై నార్త్‌జోన్ డిసిపి చందన దీప్తి మాట్లాడుతూ నార్త్ జోన్ పరిధిలో మహంకాళి, మారేడ్‌పల్లి, రాంగోపాల్‌పేట్, గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేశాము. రోడ్లపై బెగ్గింగ్ పేరుతో సామాన్యులకు ఇబ్బంది పెడుతున్నా..19 మందిని గుర్తించాము. మహిళలు, ట్రాన్స్‌జెండర్స్‌గా మారు వేషంలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. బెగ్గింగ్ మాటున వేధింపులకు పాల్పడుతున్నారు అని ఆమె తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే వాహనదారుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారు అని డిసిపి చందన దీప్తి తెలిపారు. 19మందిలో కేవలం ఇద్దరు మాత్రమే ట్రాన్స్‌జెండర్స్. 19మందికి మెడికల్ టెస్టులు సైతం పూర్త య్యాయి. రాజేష్‌యాదవ్, అనిత ఈ టీమ్‌కి లీడర్స్. ఎలా డబ్బులు వసూలు చేయాలో ట్రైనింగ్ ఇస్తారు. ఇలాంటి వాళ్ళ వలన నగరానికి బ్యాడ్ ఇమేజ్ వస్తుందని పేర్కొన్నారు. సాయంకాలం అయితే క్రైమ్ ఆక్టివిటీస్‌కి సైతం పాల్పడుతున్నారు అని అన్నారు. బీహార్, ఆంధ్ర, తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి కొంతమందిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఈ దందా చేస్తున్నారు అని తెలిపారు. 'ఈజీ మని కోసం చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కానీ వసూళ్ల చేస్తున్న డబ్బులు ఎంచేస్తున్నారనేది దర్యాప్తు చేస్తున్నాము. గంజాయి, డ్రగ్స్ ఏమైనా సరఫరా సైతం చేస్తున్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాము. ఫేక్ ట్రాన్స్‌జెండర్స్ వాళ్ల లీగల్‌గా ఉన్న ట్రాన్స్‌జెండర్స్ ఇబ్బందులు పడుతున్నారు. బెగ్గింగ్ మాఫి యాపై మా నిఘా పటిష్టంగా ఉంది. బెగ్గింగ్ మాఫియాపై డ్రైవ్ కంటిన్యూ చేస్తాం. ఈ గ్యాంగ్‌కి లీడర్స్ వాళ్లకి షెల్టర్లు ఇస్తారు. సంగీత్ చౌరస్తా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వీళ్లకి మెయిన్ షెల్టర్ ప్లేస్' అని డిసిపి చందన దీప్తి అన్నారు.



నిమ్స్‌లో బ్యాటరీ వాహనాలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ బీరన్న

## నిమ్స్‌లో బ్యాటరీ వాహనాలు

హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త: నిమ్స్‌లో బ్యాటరీ వాహనాలను అందుబాటులోకి వచ్చాయి. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం నిమ్స్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సౌజన్యంతో నాలుగు బ్యాటరీ కార్లను శనివారం ఉదయం డైరెక్టర్ నగరి బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. నిమ్స్ రోగుల రద్దీ పెరుగుతుండడంతో ఆస్పత్రి ప్రాంగణంలో ట్రాఫిక్ సమస్య, శబ్ద వాయు కాలుష్యంతో రోగులు అవస్థలు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిమ్స్ యజమాన్యం నాలుగు బ్యాటరీ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం నాలుగు వాహనాలను అందుబాటులో తీసుకొచ్చామని, అవసరమైతే మరిన్ని వాహనాలను సమకూర్చేల చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్‌లు కెవి కృష్ణారెడ్డి, లక్ష్మీ భాస్కర్, నెఫ్రాలజీ ప్రొఫెసర్ స్వర్ణలత, డాక్టర్ సాయిబాబా, ఎగ్జిక్యూటీవ్ రిజిస్ట్రార్ శాంతి వీర్, మీడియా ఇన్‌చార్జ్ సత్యగౌడ్, రాజ్‌కుమార్, రాము పాల్గొన్నారు. కాగా, బ్యాటరీ వాహనాలను పంజాగుట్ట, బంజారాహిల్స్ గేట్ల వద్ద అందుబాటులో ఉంచారు. వాటిలో రోగి తోపాటు ఒక్క సహాయకుడినే అనుమతిస్తారు.

## మూగ, చెవిటి మహిళపై అత్యాచారం

మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త : మూగ, చెవిటి మహిళపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎం.సైదేశ్వర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హుమాయూన్‌నగర్‌లో నివాసం ఉంటున్న మహిళ ఇంట్లోకి అదే ప్రాంతానికి చెందిన సాయి (24) ఇంటోకి చొరబడి బాధిత మహిళపై అత్యాచారం చేశాడు. ఆతరువాత ఆమెను ఇంట్లోనే ఉంచి బయట గడియపెట్టి అక్కడి నుంచి జారుకున్నాడు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గడియ తెరిచి చూడగా ఇంట్లో మహిళ ఒంటిగా ఉంది. జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పగా హుమాయూన్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 21న సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటన

బక్కూరి నర్సింగ్ రావు

మెట్టుగూడ, ఆగస్టు 19 ప్రభాతవార్త: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచికొని పార్టీబలోపేతానికి సికింద్రాబాద్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ నెల 21న పర్యటించనున్నారని నియోజక వర్గ అధ్యక్షులు బక్కూరి నర్సింగ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మెట్టుగూడలో మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు అధికంగా ఉండే మెట్టుగూడ, తార్నాక, అడ్డగుట్ట డివిజన్లలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విస్తృతంగా పర్యటించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు బక్కూరి నర్సింగ్ రావు పేర్కొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతానకి ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి ఐదు డివజన్లలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి చయాల్సిన పోరాటాన్ని ముమ్మరం చేసేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడుతాయని ఆయన చెప్పారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని మెట్టుగడ భవాని ఫోటో స్టుడియో వద్ద జెండాను ఆవిష్కరణతో పర్యటన ప్రారంభమై అడ్డగుట్ట ఏసీఎస్‌నగర్ అంబేద్కర్‌నగర్ తుకరాంగేట్ మీదుగా ప్రవీణ్ కుమార్ పర్యటన సాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మద్యం షాపుల ముందు అడ్డగోలు పార్కింగ్

### ట్రాఫిక్‌తో ఇబ్బందిపడుతున్న సామాన్య ప్రజలు ✪ పోలీసుల హెచ్చరికలు బేఖాతరు



హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త: సాయంత్రం అయితే చాలు నగరంలోని ప్రధాన రహదారుల వెంటనున్న మద్యం దుకాణాల ముందు మందుబాబుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. మద్యం కొనుగోలుకు సేవించడానికి వచ్చే వారి వాహనాల పార్కింగ్‌తో రోడ్లపై నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. నిత్యం వందలాది వాహనాలు నడిచే ప్రధాన రహదారులపై ఉన్న దుకాణాల ముందు సరైన పార్కింగ్ స్థలం లేక సాయంత్రం నుండి మెదలుకొని రాత్రి పదిగంటల వరకు రహదారులపై అడ్డదిడ్డంగా వాహానాలను నిలిపివేస్తున్నారు. నగరంలోని ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్, అంబర్‌పేట్, ఎల్‌బినగర్, వనస్థలిపురం, హయత్ నగర్ ప్రాంతాల్లో ప్రధాన రహదారి వెంట ఉన్న మద్యం దుకాణాల ముందు వాహనాలు రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. వీటికి తోడు వైన్‌షాపు కు అనుకొని ఉన్న ఇతర వాణిజ్య సముదాయాల ముందు కూడా వాహానాలు నిలుపుతుండటంతో ప్రజలు, దుకాణదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జనావాసాల మధ్య ఉన్న వైన్‌షాప్‌ల మూలంగా మందుబాబుల ఆగడాలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నామని. షాపుల ముందు యథేచ్ఛగా ఎక్కడ పడితే అక్కడ గంటలకొద్దీ వాహానాలను నిలిపివేస్తూ బహిరంగానే మద్యం సేవిస్తు మందుబాబుల ఆగడాలకు హద్దే లేకుండా పోతుందని, సెలవు దినాల్లో మరీ తాకిడి ఎక్కువగా ఉంటుందని ఇతర దుకాణదారులు వాపోతున్నారు.

పర్మిట్‌రూమ్‌కు స్థలం కేటాయించే నిర్వాహకులు వాహానాలకు మాత్రం పార్కింగ్ కేటాయించటంలేదు. దీంతో పార్కింగ్ ఎక్కడ చేయలో తెలియక రోడ్లపైనే వాహానాలను నిలిపివేస్తున్నా రు. దీంతో వాహనదారులు రోడ్లకు ఇరువైపులా వాహానాలను నిలుపుతున్నారు. ఆదీకాక వైన్‌షాప్‌నకు చుట్టు ప్రక్కల ఉన్న దుకాణాల ఎదుట వాహానాలు నిలుపుతుండటంతో వ్యాపారాలు చేసుకోలేక పోతున్నా మని పలు దుకాణాదారులు వాపోతున్నారు. వైన్స్ షాప్ ముందు పార్కింగ్ క్రమబద్ధీకరించేందుకు కనీసం మనిషిని కూడా పెట్టడం లేదు. ఇప్పటికైనా అధికారలు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**బహిరంగంగానే మద్యం..** కొందరు మందుబాబులు మద్యం కొనుగోలు చేసి పర్మిట్‌రూమ్‌లలోకి వెళ్లకుండా బహిరంగ మద్యపానానికి పాల్పడుతున్నారు. చుట్టు ప్రక్కల ఉన్న దుకాణాల ముందు కూర్చోని సేవిస్తున్నారు. దీంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని స్థానికుల వాపోతున్నారు. రాత్రి అయితే చాలు మద్యం దుకాణాల ముందు నుండి వెళ్లాలంటే జంకుతున్నామని వాపోతున్నారు. వైన్‌షాప్ పరిసర ప్రాంతాలు రాత్రయితే అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతూన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## నాకంటే.. నాకే!

### కంటోన్మెంట్ నియోజకవర్గం

### టికెట్ కోసం పోటీ పడుతున్న ఆశావహులు

### పోటా పోటీతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేతలు

కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపించడంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీ నుంచి టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత, మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఎన్.శ్రీగణేష్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్‌లు బిఆర్ఎస్ టికెట్ కోసం ఆశిస్తూ నియోజకవర్గంలోని వివిధ కాలనీలు, బస్తీల్లో పోటా పోటీతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న ఆశావహులతోపాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాండు యాదవ్, లోకనాధం, పి.శ్యామ్ కుమార్, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, 5వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నేత పెద్దాల నర్సింహ్మా, ముప్పిడి మధుకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్ ఎవరికి టికెట్ కెటాయించిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని, 2వ విడత దళిత బంధు, బీసీ బంధు అంశాలపై చర్చించేందుకు ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అయితే బిఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న చైర్మన్లు నలుగురిలో మన్నెక్రిషాంక్, గజ్జెల నాగేశ్‌లు సమావేశానికి హాజరు కాగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత, బిఆర్ఎస్ నేత శ్రీగణేష్‌లు హాజరు కాలేదు.

## ప్రభుత్వ సిటీ కళాశాలలో ఘనంగా తీజ్ పండుగ సంబరాలు



తీజ్ పండుగ సంబరాలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

చార్మినార్, ఆగష్టు 19 ప్రభాతవార్త : ప్రభుత్వ సిటీ కళాశాల ఆవరణలో శనివారం సిటీ కళాశాలలోని బంజారా విద్యార్థినీ విద్యార్థుల ఆధ ్వర్యంలో ఘనంగా తీజ్ పండుగ సంబరాలు జరిగాయి. బంజారా విద్యార్థినీల సాంప్రదాయ నృత్యాలు, ఆట పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి రవీందర్ నాయక్ మాట్లాడుతూ బంజార సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి భవిష్యత్తు తరాలకు మన చరిత్ర అర్థమయ్యేలా చెప్పాలని తెలిపారు. డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా (గిరిజన) సమాజంలో అతి పవిత్రమైన పండుగని, తొమ్మిది రోజులు అత్యంత భక్తి శ్రద్దలతో సేవాలాల్ మహారాజ్‌కు జగదాంబ అమ్మ వారికి పెండ్లి కాని అమ్మాయిలు పూజలు చేస్తారని, తొమ్మిదివ రోజున తీజ్ నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్, సేవాలాల్ శీను, అజ్మీర సుజాత, డాక్టర్ శుక్లా, డాక్టర్ యాదయ్య, ఎస్‌పి నాయక్, మౌనిక, రవి, కళ్యాణ్, రమేష్, జైపాల్, సందీప్, లక్ష్మణ్, కవిత, ప్రవీణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2నుంచి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ

### తొలివిడతలో 13వేలమంది లబ్దిదారులకు కేటాయింపు: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



కలెక్టర్లతో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ సెప్టెంబర్ 2 తేదీ నుంచి శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కలెక్టర్లు, జిహెచ్ఎంసి కమిషనర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీన జిహెచ్ఎంసి పరిధిలోని 8ప్రాంతాల్లో అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయడం జరుగుతుందని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో పారదర్శకత ఉండేందుకుగానూ ఈనెల 24వ తేదీన హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ర్యాండో మైజేషన్ సాప్టవేర్‌ను ఉపయోగించి డ్రా పద్దతిలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మొదటివిడతలో 13వేలమంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించనున్నట్లు మంత్రి వివరించారు. సిఎం కెసిఆర్ పెద్ద మనస్సుతో పేద ప్రజల సొంతింటికి కల నెరవేర్చి తన ఉదారత్వాన్ని చాటుకున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రోడ్లు, డ్రైనేజీ,వాటర్ ,విద్యుత్ వంటటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ప్రభుత్వం నిర్మించి పేదలకు ఉచితంగా అందజేస్తుందని చెప్పారు. ఈసమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అమయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ముగ్ధమనోహరం కూచిపూడి ద్వయం రంగప్రవేశం



కీర్తన, నమ్రత కూచిపూడి నృత్యప్రదర్శనలో దృశ్యం

రవీంద్ర భారతి, ఆగస్టు 19 ప్రభాతవార్త : ప్రముఖ కూచిపూడి నాట్యపాఠశాల దీపాంజలి ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో శనివారం రాత్రి ప్రఖ్యాత నాట్య గురువు, సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి శిష్యులు, భీమవరపు మధు, ప్రవీణ దంపతుల కుమార్తెలు కీర్తన, నమ్రత ద్వయంల కూచిపూడి రంగప్రవేశం వివిధ అంశాల అద్భుత ప్రదర్శనతో ముగ్ధమనోహరంగా సాగింది. కళాకారిణులు కీర్తన, నమ్రతలు తమ కూచిపూడి రంగప్రవేశాన్ని దీపికారెడ్డి కొరియోగ్రఫీలో రాగమాలికరాగం ఆదితాళంలో గణేశ పంచరత్నంతో ప్రారంభించి; గౌరీసుకుమారి; భామ ప్రవేశ దరువు; శివశివ భవభవ శరణం; తిల్లానా తదితర అంశాలతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శిస్తూ విచ్చేసి అశేష కళాప్రియులను, ఔత్సాహిక ప్రేక్షకులను అబ్బురపరిచి మంత్రముగ్ధులను చేశారు. నాట్యగురువు దీపికారెడ్డి నట్టువాంగం; డి.శ్రీనివాస వెంకటశాస్త్రి గాత్రం; కె.రాజగోపాలాచార్య మృదంగం; కె.సాయికుమార్ వయోలిన్; విబిఎస్.మురళి వేణువులతో అద్భుత వాద్యసహాకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.

## గిరిజన మహిళపై పోలీసుల తీరు అమానుషం

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత



బాధిత గిరిజన మహిళ లక్ష్మిని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత

సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: గిరిజన మహిళను పోలీసులు చిత్రహింసలు చేయడం హేయమైన చర్య అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ఎల్‌బినగర్ పోలీసుల చేతిలో అమానుషంగా చిత్రహింసలకు గురై ఆసుపత్రి పాలైన మీర్‌పేట్ నందిహిల్స్‌కు చెందిన వాస్లావత్ లక్ష్మిని శనివారం సాయంత్రం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత మహిళకు కొంత ఆర్థిక సాయం అందించారు. అనంతరం పారిజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే నిర్బంధించి పోలీస్‌స్టేషన్‌లో చిత్రహింసలు పెట్టడం దారుణమని అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేనావత్ బాలు నాయక్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రంజిత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సూరారంలో కార్డెన్ సెర్చ్

జీడిమెట్ల, ఆగస్టు 19 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారంకాలనీ, రాజీవ్‌గృహాకల్ప, తెలుగుతల్లినగర్‌లలో మేడ్చల్ అడిషనల్ డిసిపి ఇక్బాల్ సిద్దిక్ ఆధ్వర్యంలో దుండిగల్, సూరారం, మేడ్చల్ పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి ఏసిపి వెంకట్‌రెడ్డి కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంట్లో తనఖీలు నిర్వహించి ధృవపత్రాలు సరిగాలేని 42ద్విచక్రవాహానాలు, 2ఆటోలతో పాటు బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 150 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. 16మంది పాత నేరస్థులను గుర్తించి విచారిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఎవరైనా అనుమానితులు ఉంటే పోలీసులకు తెలియజేయాలని స్థానికులకు సూచించారు.

## కాంట్రాక్ట్ -ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, రమేష్

హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త: వివిధ ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న 50వేలమంది కాంట్రాక్ట్ -ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యా నగర్‌లో తెలంగాణ మత్స్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాముల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావే శానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతరెండు నెలలుగా, వైద్యఆరోగ్యశాఖలోని ఏఎన్ఎం ఉద్యోగులు, మత్స్యశాఖ, విద్యాశాఖలోని సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. వీరి ఉద్యమాలకు సిఎం కెసిఆర్ స్పందించాలన్నారు. తాత్కాలిక ఉద్యోగులకు కూడా రెగ్యూలర్ ఉద్యోగులకు ఉండే అన్నీ అర్హతలు వీరిని పర్మినెంట్ చేయడానికి ఉన్నాయన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా చేరి అంకితభావంతో ఏళ్లుగా వీరు ఒకేశాఖలో పనిచేస్తున్నారన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు సైతం తాత్కాలిక ఉద్యగులను రెగ్యూలర్ ఉద్యోగాలకు ఉండే అన్నిఅర్హతలు ఉంటే పర్మినెంట్ చేయాలని రాజస్థాన్ కేసులో తీర్పు చెప్పిందన్నారు. అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సూచించిందన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యోసుదాసు, కిరణ్, పూర్ణచంద్, నీల వెంకటేష్, రామకృష్ణ, రాజ్‌కుమార్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట డివిజన్‌లో పాదయాత్ర ప్రారంభించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే



శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పాదయాత్ర ను ప్రారంభిస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ఆగస్టు 19,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గతంలో వర్షాలు వచ్చాయంటే లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్చి ఇళ్లలో నుంచి ప్రజలు బయటకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఆ సమస్యను పరిష్కరించే దిశగా ప్రణాళికలు సిద్దం చేస్తూ భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్నామని,దీని వల్ల గతంలో ఉన్న సమస్యకు పరిష్కారం చూపగలిగామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బేగంపేట డివిజన్ పరిధిలోని ప్రకాశం నగర్‌లో బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో జీహెచ్ఎంసీ అధికారులతో పాటు అన్ని ముఖ్య శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం, కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరిలు రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మఠం సదాశివ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను అందజేసారు. అనంతరం పాద యాత్ర సందర్భంగా పలువురు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే మాధవరం జీహెచ్ ఎంసీ అధికారుల దృష్టికి తీసికెళ్లి అక్కడి కక్కడే పరిష్క రింపజేసారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు టి.శ్రీహరి, విశాల్‌సూధమ్, పొన్నబోయిన సురేష్ యాదవ్, బంగారి శ్రీను, మాణిక్, గోవింద్, సి.సత్యనారాయణ, శేఖర్, వివిధ ముఖ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళాసీగూడా కామాక్షమ్మను దర్శించుకున్న మర్రి



కామాక్షి అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు మర్రి

బేగంపేట, ఆగస్టు 19,ప్రభాత వార్త : రాంగోపాల్‌పేట కళాసీగూడా (మినర్వా కాంప్లెక్స్ వెనుక) ఉన్న శ్రీ కామాక్షమ్మ దేవాలయంలో ఎన్ డి ఎం ఏ ఉపాధ్యక్షులు, బీజేపీ నాయకులు మర్రి శశిధరరెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకొని అమ్మవారికి జరిగిన ప్రత్యేక గాజుల అలంకరణ ఉత్సవంలో మర్రి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆహ్వానితులు మర్రిని శాలువాతో సత్కరించి అమ్మ వారి తీర్థ,ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కె.శ్రీనివాస్, కార్యదర్శి సురేష్, సభ్యులు గోవర్ధన్, గోపి,దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్,బీజేపీ నాయకులు వజనాల దయానంద్‌రావు, సి.కె.నర్సింగరావు. రమేష్,శ్రవణ్,గుంటి సత్యనారాయణ, చంద్రపాల్‌రెడ్డి,పార్శి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఉదయ్ నగర్ కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

## ప్రజా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరిస్తా : మంత్రి తలసాని

సంజీవరెడ్డినగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరిస్తానని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఉదయ్ నగర్ కాలనీలో సనత్ నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్‌రెడ్డి, జోనల్ కమీషనర్ వెంకటేశ్‌లతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో పార్కును అభివృద్ధి చేయాలని, ఓపెన్ జిమ్,చిన్నపిల్లల క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం. హరిశంకర్, ఇఇ.ఇందిరా, బిఆర్ఎస్ నాయకులు ఖలీల్, సంతోష్, సునీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి

తిరుమలగిరి, ఆగస్టు, 19 ప్రభాతవార్త: దైవాన్ని పూజించడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెలనాగేశ్ అన్నారు. శనివారం తిరుమలగిరి వీర హన్‌మాన్ దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గజ్జెల నాగేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ దైవాన్ని పూజించడం వల్ల మానసిక ప్రశాంతత జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు, రావుల సతీష్, నాగేశ్ యాదవ్,యాదగిరి, కిట్టు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు వినతి పత్రం అందజేస్తున్న ఆరోగ్య సిబ్బంది

దుండిగల్, ఆగస్టు 19 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి ఎంటమాలజీ ఆరోగ్య సిబ్బంది శనివారం ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు రెగ్యూలరైజ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని, కనీసం వేతనం అమలు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

### కొర్రెములలో మహంకాళి ఆలయ నిర్మాణానికి 21 వేల 116 రూపాయల విరాళం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాత వార్త: మండలంలోని కొర్రెముల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మహంకాళి సమేత బ్రహ్మ సూత్ర నీలకంఠ స్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ వార్డు సభ్యుడు బాస్కర్ గౌడ్ 21 వేల 116 రూపాయలు విరాళంగా అందజేసినట్లు సర్పంచ్ ఓ. వెంకటేశ్ గౌడ్ తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షిద్దాం



ఎంపీ జోగిన పల్లి సంతోష్‌కుమార్‌కు జ్ఞాపికను అందజేస్తున్న డిపీఎస్ చైర్మన్ మల్కాకొమురయ్య

నాచారం, ఆగస్టు 19 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం అందరం కృషి చేద్దామని ఎంపీ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సీడ్ బాల్ కార్యక్రమానికి ఎంపీ జోగిన పల్లి సంతోష్‌కుమార్ హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచి విద్యార్థులతో మొక్కలు నాటేవిధంగా అవగాహన కల్పించి వారిలో ప్రకృతిని ప్రేమించే విధంగా ప్రేరిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి యేటా వందలాది కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుందన్నారు. మనందరి కోసం ప్రతి ఒక్కరం ఇంటికొక చెట్టును నాటుదామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో సీడ్ బాల్ ప్రాధాన్యత గురించి వివరించడంతో పాటు సీడ్ బాల్స్ తయారు చేయించి నాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య,నరసింహ్మా చార్య, స్కూల్ చైర్మన్ మల్కా కొమురయ్య, సీఈఓ మల్కా యశస్వీ, హేమ బాడబూషితో పాటు వందలాది మంది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ దీక్ష కళాకారుని ఉన్నతికి దోహదపడతాయి



వినోద్‌బాబుకు పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త: కళారంగంలో ఎదిగేందుకు ఉన్నత స్థాయిలో నిలిచేందుకు క్రమశిక్షణ దీక్ష దోహదపడతాయని ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేశ్ అన్నారు. సంగీత్ సితారే బి.వినోద్‌బాబుకు పద్మభూషణ్ ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యం సంగీత పురస్కార ప్రదానోత్సవ సభ జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా మాదవపెద్ది సురేశ్, ఆర్‌పి.పట్నానాయక్ హాజరై ఈ పురస్కారాన్ని సంగీత దర్శకుడిగా రజతోత్సవ వేడుక సందర్భంగా పురస్కారాన్ని వినోద్‌బాబుకు అందించారు. లలితా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షుడు డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యువకళావాహిని సంస్థ అధినేత, వ్యాఖ్యాన వాచస్పతి లంకా లక్ష్మినారాయణ, ప్రముఖ సంగీత దర్శకులు కలగా కృష్ణమోహన్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి స్థాపకులు, సిటీ మ్యూజిషియన్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.రామాచారి, సినీ మ్యూజిషియనన్స యూనియన్ అధ్యక్షురాలు, ప్రముఖ గాయని బి.విజయలక్ష్మి, నర్తకి, రంగస్థల, టీవీ, నటీ ఎం.సాయిసుప్రియ, నిర్వాహక సంస్థ ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సంగీత సితారే ఆర్కెస్ట్రా నిర్వహణలో సంగీత విభావరి కార్యక్రమంలో గాయనీ గాయకులు విజయలక్ష్మి, బి.వినోద్‌బాబు, డి.సురేఖామూరినత, కె.రామాచారి, వెంకటేశ్‌మూర్తి, నిత్యసంతోషిణి తదితరులు అద్భుతంగా గానం చేసి ప్రశంసలు అందుకున్నారు.

### రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన

## మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ప్రతినిధి బృందం




మైలార్‌దేవ్‌పల్లి,ఆగస్టు 19 ప్రభాతవార్త : దేశంలో ఉత్తమ పోలీస్ స్టేషన్ ఒకటిగా ఎంపికైన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ప్రతినిధి బృందం సందర్శించింది. రాజేంద్రనగర్‌లో పోలీస్ స్టేషన్‌లో కేసులు పని తీరు,నేరాల నివారణ కోసం రాజేంద్రనగర్ పోలీసులు తీసుకుంటున్న చర్యలతో పాటు పలు అంశాలను మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ప్రతినిధి బృందం స్వయంగా అడిగి తెలుసుకుంది. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎంతో పరిశుభ్రంగా ఉంచటంతో పాటు కేసులకు సంబంధించి పోలీసులు తీసుకుంటున్న చర్యలపై రాజేంద్రనగర్ పోలీసులను మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ప్రతినిధి బృందం అభినందించింది. ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి,రాజేంద్రనగర్ ఎసిపి గంగాదర్,ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు,ఎస్ఐ రమేష్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మైనర్స్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ నేరం

**ఎసిపి టీటీ బేగంపేట జి.శంకర్రాజు**




రోడ్డు భద్రతా జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసిపి శంకర్రాజు తదితర సిబ్బంది

నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : మైనర్లకు వాహనాలు ఇవ్వడం, వారు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ల వాడకం చట్ట రీత్యా నేరం, శిక్షార్హమని, అంతేకాక ఎన్నో అనర్థాలు, ప్రమాదాలకు మూలకారణమని, సదరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినా, వారివల్ల రోడ్డుపై ప్రయాణిస్తున్న వారికి ప్రమాదాలు వాటిల్లినా వారి కుటుంబీకులకు కూడా తీరనిలోటు అన్యాయం చేసినట్లేనని హైదరాబాద్ బేగంపేట ఏసిపి టీటీఐ జి.శంకర్రాజు తెలిపారు. ఈరోజు ఆయన తన సిబ్బందితో కలిసి లక్డీకాపూల్ డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ ఇండియా కార్యాలయంలో సైఫాబాద్ ట్రాఫిక్, ఎల్ అండ్ టి పీఎస్ పరిధిలో ఉన్న పలువురు సిబ్బందికి ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న 150మందికి రోడ్డు భద్రతా జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతోపాటు వారి సందేహాలను నివృత్తి చేశారు.

## స్మారక కథా పురస్కారాల ప్రదానం

రవీంద్రభారతి, ఆగస్టు 19 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతి 2వ అంతస్తులో ప్రివ్యూ థియేటర్‌లో ఉదయం 10గంటల నుండి పురాణం శ్రీనివాసశాస్త్రి కథలు పుస్తకావిష్కరణ, స్మారక కథా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సీనియర్ జర్నలిస్టు, రచయిత తాడిప్రకాష్ సభాధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ప్రసిద్ధకవి, సాహితీవేత్త నగ్నముని విశిష్ట అతిథిగా విచ్చేసి ఆత్మీయ అతిథులు జె.ఎన్.మూర్తి, ఆర్.వి.రామారావు, నాగసూరి వేణుగోపాల్, సాంధ్యశ్రీ తదితరులతో కలిసి ముందు పురాణం శ్రీనివాసశాస్త్రి కథలు పుస్తకాన్ని ఆవిష్కరించి, అనంతరం ప్రముఖ రచయిత వి.రాజారామ్మోహనరావుకు, వర్ధమాన రచయిత్రి ఊహాశ్రీలను ఘనంగా సత్కరించి పురాణం శ్రీనివాసశాస్త్రి స్మారక కథా పురస్కారాలను, ప్రముఖ చిత్రకారుడు సుభానికి కోకిలమ్ సాహితీ సాంస్కృతిక వేదిక పురస్కారం ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా బ్నిం, బులుసు సాయిరాం, పడాల రాములు, ముక్కామల చక్రధర్, దీప్తిశ్రీ, మార్పు గోపినాథ్, బాలాంత్రపు వెంకోబ్, యాదగిరి, రాంలాల్‌లు పాల్గొనున్నట్లు, అధికసంఖ్యలో సాహితీప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం



కాలీకబర్‌కు చెందిన జావిద్ ఖాన్‌కు చెక్కును అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్

చార్మినార్,ఆగష్టు 19 ప్రభాతవార్త : మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని చార్మినార్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎ.అనిల్ కుమార్ అన్నారు. మైనార్టీ బంధు పథకం కింద మంజూరైన లక్ష రూపాయల చెక్కును శనివారం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ కాలీకబర్ ప్రాంతానికి చెందిన లబ్దిదారుడైన జావిద్‌ఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు కోసం వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్,మహేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జీఐలో మేనేజ్‌మెంట్ జాతీయసదస్సు

ఘట్‌కేసర్, ఆగష్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగ జాతీయ సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్నోవేషన్స్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మేనేజ్‌మెంట్ సక్సెస్-2023 (ఐఈటిఐఎంఎస్)ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైండ్స్ డాట్స్ సంసల్టింగ్ కంపెనీ వ్యవస్థాపక డైరక్టర్ రాంజలదర్గం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను ఉద్దేశించి మానవ ఆవిష్కరణలు ఏవిధంగా ఉత్పత్తి అవుతయో లక్ష్యాలను ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలనేది తెలియజేశారు. కళాశాల డైరక్టర్ సీవి క్రిష్ణారెడ్డి, డీన్ జనార్దనరాజు, సదస్సు కన్వీనర్ ఎంబిఏ డీన్ రవీంద్రరెడ్డి, ఇంజనీరింగ్, ఫార్మసీ డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని మధుకర్ మృతిని రాజకీయాలకు వాడుకోవడం సరికాదు

హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో దళిత యువకుడు మంథని మధుకర్‌చావును రాజకీయంగా వాడుకుంటూ ఇతరులపై దురదచల్లడం సరికాదని మంథని ఎంపిపి కొండ శంకర్, మధుకర్ మేనమామలు తగరం శంకర్‌లాల్, తగరం రాజు అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమూవేశంలో ఎస్సీ,ఎస్టీ బిసి మైనార్టీ ఐవ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భూపల్లి రాజు, బహుజన మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, కొండరవిందర్ తదితరులతో కలిసి మాట్లాడారు. మధుకర్ చనిపోయి ఏడేళ్ల అవుతుందని, ఆకేసు కోర్టులో నడస్తుందన్నారు. అయినప్పటికి ఎన్నికలు రాగానే మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మధుకర్ కేసును తెరపైకి తెచ్చి రాజకీయం లబ్దిపొందే కుట్రలు చేస్తు జెడ్పీచైర్మన్ పుట్టమధుపై అసత్య ప్రచారానికి తెరలేపారన్నారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులు ఆయన వెంటే కాంగ్రేస్ పార్టీలో ఉన్నారని వారిపై చర్యలకు డిమూండ్ చేయకుండా బిఆర్ఎస్ నేతలపై అసత్య ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మధుకర్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని వారుడిమాండ్ చేశారు.

## చురుకుగా సాగుతున్న ఖైరతాబాద్ మహాగణపతి పనులు




ఖైరతాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని నగరంలోని ఖైరతాబాద్ మహాగణపతి 50 శాతం పూర్తయ్యింది. ఈ మహాగణపతికి ఈ యేడు 'శ్రీ దశమహా విద్యా గణపతి' గా రూపుదిద్దుకుంటూ చవితికి సిద్ధమవుతున్నాడు. వెల్డింగ్ పనులు పూర్తి చేసుకుంటూ బంకమట్టితో రాబోయే రోజుల్లో రకరకాల రంగులతో అశేషభక్తజనానికి దర్శనమివ్వనున్నాడు. ఈ మహాగణపతికి కుడి, ఎడమలవైపు లక్ష్మి నరసింహాస్వామి, వీరభద్రస్వామిలు రూపుదిద్దుకుని కొలువుదీరనున్నారు. వినాయక ప్రతిమ కోసం శ్రమించే వారంతా దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన వారై ఉండటం విశేషం. రాష్ట్ర పలు జిల్లాల, ప్రాంతాల నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు ఖైరతాబాద్ భారీ గణపయ్య చూపరులను ఈ సారి కనువిందు చేయనున్నారు. వివిధ సేవా సంస్థల వారు వినాయక చవితి పర్వదినాన పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తున్నట్లు కొందరు ఉత్సవ కమిటి ప్రతినిధులు సూచిస్తున్నారు. చవితి నుంచి పది రోజుల పాటు అశేషంగా భక్తులు ఒకవైపు, మరోవైపు ప్రముఖులు, అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మంత్రులు, విఐపిలు ఈ మహాగణపతిని దర్శించుకోనున్నారని ఇంకొందరు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా ప్రతి యేటా సర్వసాధారణమేనని ఉత్సవ కమిటి వారు చెబుతున్నారు.

## బీమారంగంలో రాణించడానికి ఉత్తమ అవకాశాలు

చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త: బీమారంగంలో రాణించడానికి ఉత్తమ అవకాశాలు ఉన్నాయని ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి బిఆర్ అంబేద్కర్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 'బీమారంలో అవకాశాలపై ఇంటరాక్టివ్ సెషన్' కార్యక్రమం జరిగింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పి.వి.రమణకుమార్, డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్స్, ఎంబిఏ అధ్యాపకులు, విద్యార్థులఉ పాల్గొన్నారు. ముఖ్యవక్తగా బజాజ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ప్రాంతీయ మేనేజర్ కిషోర్‌రెడ్డి కళాశాల ఎంబిఏ విద్యార్థులతో పరస్పర చర్చాగోష్ఠి కార్యక్రమం జరిగింది. బీమారంగంలో విజయవంతమైన కెరీర్ ఎలా నిర్మించుకోవాలో ఆయన ఇవరించారు. ఎంబిఏ గ్రాడ్యూయేట్‌లకు బీమారంగంలో ఉన్న సవాళ్ళు, అవకాశాల గురించి ప్రసంగించారు. బజాజ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ సేల్స్‌మేనేజర్, శ్యామలాదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, బీమారంగంలో ఉన్న గొప్ప అవకాశాలను ఎలా ఉపయోగించుకోవచ్చో, వారి స్థిరమైన కృషి, అనుభవంతో ఉన్నత స్థానాలకు ఎలా చేరుకోవాలో వివరించారు. బీమారంలో కెరీర్‌కు సంబంధించి విద్యార్థులు అడిగి పలు ప్రశ్నలకు వక్తలు ప్రసంగించారు.

## గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల తనిఖీ



మహేంద్రహిల్స్‌గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటున్న కార్యదర్శి నవీన్ నికోలస్

కంటోన్మెంట్,ఆగస్టు 19 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను శనివారం గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలకు టీచర్లు ఎలాంటి విద్యా బోధన చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అదనంగా నిర్వహిస్తున్న ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్, ఓపి బిసీ క్యాంప్‌లు ఎలా నిర్వహిస్తున్నారని పర్యవేక్షించారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను పర్యవేక్షించారు. శిథిలావస్థలో ఉన్న భవనాల పునర్ నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్రహిల్స్ ప్రిన్సిపాల్ వినోలా, వైస్ ప్రిన్సిపాల్ భారతీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సుజాతలు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త : ఆర్థిక సమస్యలతో పాటు కుటుంబ కలహాల కారణంగా విసుగు చెందిన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం సాయంత్రం సులేమాన్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సులేమాన్ నగర్‌కు చెందిన మహ్మద్ అసద్‌కు భార్య,ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కుమార్తె సాధియా ఫాతిమా (18) పదివ తరగతి వరకు చదువుకుని ఇంటి వద్దనే ఉంటున్నది. కాగా మహ్మద్ అసద్ భార్య,పిల్లలకు దూరంగా వేరే చోట ఉంటున్నాడు. అసద్‌కు అతని భార్యతో గత కొంత కాలంగా కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. తండ్రి దూరంగా ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తటంతో పాటు కుటుంబంలో చోటు చేసుకున్న కలహాల కారణంగా సాధియా ఫాతిమా (18) విసుగు చెంది శనివారం సాయంత్రం ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సాదియా ఫాతిమా మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




జింఖానా గ్రౌండ్స్‌లో జరిగిన అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన తెలంగాణ జట్టు

## ఒక్క ఫోటో ప్రభుత్వాలను కుదిపేస్తుంది.. కళ్లు తెరిపిస్తుంది: మధుయాష్కీ



ఛాయా చిత్రాలను ఆసక్తితో దర్శిస్తున్న మధు యాష్కీ

నాంపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : వందపదాలు ఇవ్వలేని సమాచారం ఒక్క ఫోటో అందిస్తుందని, ఆ ఒక్కఫోటోకి ప్రభుత్వాలను కుదిపివేసి కళ్లు తెరిపిస్తుందని టీపిసిసి సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మధుయాష్కీగౌడ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హై ఆక్టేన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన 2రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను మధుయాష్కీ నిర్వాహకులు అనిల్, దేవిప్రసాద్, తేజ, రాకేష్, పరమేష్, రాజేశ్వరి, సీనియర్ ఫోటోజర్నలిస్టు సతీష్‌లతో కలిసి రిబ్బన్‌కట్‌చేసి, జ్యోతిప్రకాసనంతో లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఫోటోలు సంతోషాన్ని, బాధలతోపాటు భావోద్వేగాలను తెలుపుతాయని, నిజాలను కళ్లకు కట్టేందుకు ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయని స్పష్టంచేస్తూ తన మొట్టమొదటి హాబీ ఫోటోగ్రఫీ అని, ఔత్సాహికులకు ఫోటోగ్రఫీలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే ప్రాణాలకు తెగించి ఫోటోలు తీసే ఫోటోగ్రాఫర్స్ ముఖ్యంగా ఫోటోజర్నలిస్టులకు సరైన ప్రోత్సాహం, సహకారం అందించాల్సిన అవసరం ప్రభుత్వాలపై కూడా ఉందన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**మర్రి రాజశేఖర్‌రెడ్డి, జంపనప్రతాప్**


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 6వ వార్డులో ప్రసిద్ధిగాంచిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మల్కాజిగిరిపార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లు మన్నెక్రిషాంక్, గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డిలు తెలిపారు. 6వ వార్డు నందమూరి నగర్‌లో శ్రీ అభయాంజనేయ ఆలయ పున: నిర్మాణ భూమి పూజకు వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రముఖ దాత కుంచం శ్యామ్ రావ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, రావుల సతీష్, రాజు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

నిజాంపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధి మధురానగర్‌లో శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థా పన చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటానని పేర్కో న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, నాయకులు గోపాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, సంక్షేమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రగతినగర్ హిందూ శ్మశానవాటికను పరిరక్షిస్తాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని హిందూ శ్మశానవాటికను శనివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఈ మహాప్రస్థానం గత 30సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉందని, అయితే ఈ మధ్య కొందరూ అసాంఘిక వ్యక్తులు దీనిని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆక్రమణదారులు ఎంతటి వారైనా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదిన చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటరున్ల ఇంద్రజిత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, చిట్ల దివాకర్, నాయకులు గోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రాములునాయక్, అల్విన్ కంపెనీ పదవివిరమణ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు


కార్వాన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఠాకూర్ జీవన్‌సింగ్

మెహిదీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇళ్ళు లేదన్నారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శనివారం కార్వాన్ డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఠాకూర్ జీవన్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతు న్నారని, అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో నాయకులు ముత్యాల భాస్కర్ కార్యకర్తలు ఉన్నారు.

## మహిళలకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ


ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కావ్యారెడ్డి, చీరె సుచిత్ర

బేగంపేట ఆగస్టు 19,ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న గొప్ప సంకల్పంతో ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తూ వారి కాళ్లమీద వారు నిలబడేట్లు చేస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి అన్నారు.అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ తరుపున రాంగోపాల్‌పేట డివిజన్ కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచితంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ పూర్తి చేసుకున్న 35మంది మహిళలకు కావ్యారెడ్డి శనివారం సర్టిఫికెట్లను అందజేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులలో ఏన్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారని అన్నారు.నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా టైలరింగ్,మగ్గం వర్క్,బ్యూటిషియన్ వంటి కోర్సులను ఉచితంగా శిక్షణ అందిస్తున్నారని తెలియజేసారు.వేలాది రూపాయలు వెచ్చించి మహిళలు నైపుణ్య అభివృద్ధి శిక్షణ తీసుకోలేని వారికి తమ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం ముఠా అరెస్టు

అల్వాల్, ఆగస్టు 18 ప్రభాతవార్త: వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడి చేసి పలువురిని అరెస్టు చేశారు. అల్వాల్ వెంకటాపురంలోని మారుతి నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో వ్యభిచారం జరుగుతుందనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడి చేసి ఆరుగురు మహిళలతో పాటుగా ముగ్గురు విటులు ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాలు నుంచి మహిళలను తీసుకుని వచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారు. మహిళలను బోడుప్పల్‌లోని సఖీ కేంద్రానికి తరలించడం జరిగింది. విటులుతో పాటుగా ఇద్దరు నిర్వాహకులను రిమాండ్‌కు తరలించారు.

## బిసీ బంధు పథకాన్ని తక్షణమే విడుదల చేయాలి : పిట్లనాగేశ్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం నేతలు పిట్ల నాగేశ్, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 19 ప్రభాతవార్త: బిసి బంధు పథకాలను అర్హులైన వారికి సకాలంలో ఇవ్వకుండా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం సరైందికాదని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల నాగేశ్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ నాగుల శ్రీనివాస్ యాదవ్‌లు తెలిపారు. శనివారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కులవృత్తులపై ఆధారపడిన బిసీలకు లక్షరూపాయలు సహాయాన్ని ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అయితే బిసీ బంధు పథకాన్ని ఈ నెల మొదటి వారంలో ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికి అమలు చేయడం లేదన్నారు. అయితే బిసీలకు అందాల్సి న పథకాలు ఇవ్వకుండా ముస్లిం మైనార్టీలకు శరవేగంతో మైనార్టీ బంధును ఇవ్వడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ సంఘం నేతలు జగన్ మోహన్ ముదిరాజ్,సత్య నారాయణ, సురేందర్ యాదవ్, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం


హామాలిబస్తీలో పర్యటిస్తున్న టీపీసీసీ సభ్యుడు మర్రి ఆదిత్యరెడ్డి

సికింద్రాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: సనత్‌నగర్ ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన ఏకైక లక్ష్యమని ఎంసీఆర్‌ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యుడు మర్రి ఆదిత్యరెడ్డి తెలిపారు. పద్మారావు నగర్ పరిధిలోని హామాలిబస్తీలో శనివారం ఆయ న పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు కావాల్సి న పుస్తకాలు, కుర్చీలు, ఇతర సామాగ్రిని రాజకీయాలకు అతీతంగా ఫౌండేషన్ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుడైన ఓ విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని అన్నివిధాల మెరుగైన వైద్యం అందించేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాకర్తలు, నేతలు పాల్గొన్నారు.

## ముగిసిన రుక్మిణీబాయి స్మారక క్రీడా పోటీలు


సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో కరాటే పోటీల్లో విద్యార్థులు

కంటోన్మెంట్, ఆగస్టు 19 ప్రభాతవార్త: కల అంటే నిద్రలో వచ్చేది కాదని,నిద్రపోనివ్వకుండా చేసి అబ్దుల్ కలామ్ కలలు నెరవేర్చేవిధంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో పట్టుదల చేయాలని సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ జ్యోతి మధుసూదన్ రావ్ తెలిపారు. 11వ రుక్మిణీబాయి టేబుల్‌టెన్నిస్ టోర్నమెంట్స్ మూడు రోజులుగా వెస్ట్ మారేడ్‌పల్లిలోని సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు అన్నిరంగాల్లో ప్రతిభకనబర్చేందుకు యాజమాన్యం, గురువు, వారి తల్లిదండ్రులు తమవంతు కృషి చేయాలన్నారు. నగరంలోని వందకు పైగా పాఠశాలలతో చదువుతున్న 1200 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. చెస్. కరాటే, వాలీబాల్, టేబులల్ టెన్నిస్ వంటి క్రీడల్లో ప్రతిభకనబర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు లక్ష రూపాయల నగదు,ట్రోఫీ, ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత రావ్, డైరెక్టర్లు స్వాతి, పూజా, జి.ఎం.ఉపేంద్ర రవిలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు తాను సిద్ధం : రామక్రిష్ణ

కంటోన్మెంట్,ఆగస్టు 19 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి సమర్ధులకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ నాతి రామక్రిష్ణ తెలిపారు. శనివారం 4వ వార్డులోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తాను కీలకపాత్ర పోషించానన్నారు. కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసేందుకు 1998 నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నామన్నారు. కంటోన్మెంట్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం 25 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి చెల్లించి దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

**బిజెపి సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో మహాధర్నా**


మహాధర్నాలో పాల్గొన్న బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త: పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను పంపిణీ చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ఆధ్వర్యంలో నల్లకుంట చౌరస్తా వద్ద మహాధర్నా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను, రేషన్‌కార్డులను పంపిణీ చేయడంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. పేదలకు అన్యాయం చేస్తే బిజెపి చూస్తు ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి గద్వాల్ జిల్లా ఇంచార్జ్ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పద్మవెంకటరెడ్డి, ఉమారమేశ్‌యాదవ్, వై.అమృత, నాయకులు వనం రమేశ్, వినోద్‌యాదవ్, సూర్యప్రకాశ్‌సింగ్, బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, రమేశ్‌యాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## 27 నుంచి 29 వరకు స్వామివారి పవిత్రోత్సవాలు

చిక్కడపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు వివరించారు. 27న స్వామివారికి 41 కలశాలతో అభిషేకం, స్వామివారి పవిత్రోత్సవాల అనంతరం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామికృపకు పాత్రులు కావాలని కోరారు.

## అన్ని వర్గాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు


ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఆగస్టు 19 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండవర్గాల సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఏన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ సిబ్బందిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ సాబేర్‌అలీలను కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిబ్బంది వారికి సమ్మె నోటీసును అందజేశారు.

## పది కోట్ల 15 లక్షల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 19, ప్రభాత వార్త: ప్రతి వార్డుకు 50 లక్షల చొప్పున 9 కోట్ల అంచనా వ్యయం అయ్యే బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తెలిపారు. మరో కోటీ పది హేను లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆమోదం పొందినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో చేపట్టిన అంశాలపై చైర్మన్ వివరాలు వెల్లడించారు. మున్సిపల్‌లోని 18 వార్డులకు గాను వార్డుకు అర కోటీ చొప్పున 9 కోట్ల రూపాయలు వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. మరో 50 లక్షల నిధులతో నారపల్లిలో వైకుంఠధామం నిర్మాణం కొరకు, ఎలక్షన్ల నిర్వహణ కొరకు ఐదు లక్షలు, శానిటేషన్‌తోపాటు ఇతరత్రా ఖర్చుల కొరకు 60 లక్షల రూపాయల అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ఆయా వార్డుల్లో అత్యవసర పనుల విషయమై సమావేశంలో అధికారులు, కౌన్సిలర్లతో చర్చించినట్లు చైర్మన్ పేర్కొన్నారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, సామల శ్రీలత, ఎ. శైలజ, ఎస్. రవీందర్, నల్లవెల్లి లక్ష్మి, బాలగోని వెంకటేశ్ గౌడ్, ఎస్.సుధాలక్ష్మి, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, బి. మమతరాణి, ఎఈ. కె. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీగోదా సమేత రంగమన్నార్ నాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య నిత్యం ఆలయంలో ధర్మకర్తలు పూజలు జరుపుతున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ఆవరణలో స్వామికి శేషవాహనసేవ, హనుమంతవాహనసేవ జరుపగా శనివారం సాయంత్రం అశ్వవాహనసేవ, గజవాహనసేవ జరిపారు. ధర్మకర్తలు, భక్తుల గోవింద నామ స్మరణ, మంగళవాయిద్యాలతో ఆలయ పరిసరాల్లో పల్లకిలో ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆదివారం నాగులచవితి సందర్భంగా ఉదయం 11 గంటలకు తిరుకళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు గరుడసేవలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగ ఆలంకరించిన మండపంలో రంగనాయకస్వామి, అండాళమ్మల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామి కళ్యాణంలో పాల్గొనడానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు విచ్చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. సోమవారం రంగనాయకస్వామి రథోత్సవం (జాతర) ఉండటంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేసి, పారిశుద్యం పనులు, రోడ్లు శుభ్రం చేయిస్తున్నారు.

## పోటాపోటీగా ప్లెక్సీలు.. బిఆర్ఎస్ నేతల హంగామా

చిక్కడపల్లి, ఆగస్టు 19ప్రభాతవార్త: నగరంలో ప్రారంభించిన స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం వద్ద బిఆర్ఎస్ నేతల హంగామా అంతా ఇంతా కాదు. ఇందిరాపార్కు-విఎస్టీ మార్గంలో అధికార పార్టీల నేతలు పోటాపోటీలుగా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. పరస్పర నినాదాలతో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అనుచరులు, నాయిని నర్సింహారెడ్డి అల్లుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అనుచరులు, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, నగర బిఆర్ఎస్ నేత ఎంఎన్.శ్రీనివాసరావు అనుయాయులు బలప్రదర్శనకు దిగారు. మంత్రి పర్యటన సందర్భంగా ఇందిరాపార్కు వద్ద పోలీసులు విధించిన ఆంక్షలతో వాహనదారులు చుక్కలు చూసే పరిస్థితి ఏర్పడింది. కెటిఆర్ పర్యటన సందర్భంగా ఇందిరాపార్కు రోడ్డుమార్గం మూడు గంటల పాటు మూసివేయడంతో వాహనదారులు నానా అవస్థలుపడ్డారు. ఇటు పోలీసుల తీరు అటు బిఆర్ఎస్ నేతల మంగామాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా గ్రేటర్‌లో అతి పెద్దదైన స్టీల్ వంతెనను ప్రారంభించిన సందర్భంగా విధించిన ఆంక్షలతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

**స్టీల్‌బ్రిడ్జ్ గురించి..** స్టిల్‌బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.450కోట్లను వెచ్చించగా వంతెన నిర్మాణంలో 12,500 మెట్రిక్ టన్నుల ప్రత్యేల అల్లాయ్ స్టీల్, 20వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పిల్లర్లు, స్టీల్‌ను ఉక్రయిన్ నుంచి తీసుకువచ్చారు. వంతెనలో మొత్తం 81 స్టీల్‌పిల్లర్లు, 46 ఫైల్ పౌండేషన్‌లు ఉన్నాయి. నాలుగు లైన్‌లుగా నిర్మించిన దీనిలో 426 గర్డర్లుండగా, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ చౌరస్తాలో మెట్రో కారిడార్ మీదుగా 26.54 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించడం విశేషం. నగరంలో ఇప్పటివరకు వంతెనల మీదుగా మెట్రోకారిడార్ ఉండగా...ఇక్కడ మాత్రమే మెట్రో కారిడార్‌పై వంతెన నిర్మాణం జరిగింది. బయోడైవర్సిటీ తరహాలో రెండో లెవెల్‌లో ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వద్ద స్టీల్‌బ్రిడ్జ్ ఉంటుంది. ఎస్‌ఆర్‌డిపిలోపూర్తయిన వంతెనలో ఇది 20వది కాగా..మొత్తం 47 పనులకు గాను 36 అందుబాటులోకి వచ్చినట్లయింది. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో అక్కడి ట్రాఫిక్ కష్టాలకు చెక్‌పడుతుంది. సాధారణ సమయాల్లో విఎస్టీ నుంచి ఇందిరాపార్కు వద్దకు రావడానికి 15 నుంచి 20 నిమిషాలు పడుతుండగా, స్టీల్‌బ్రిడ్జ్ ప్రారంభంతో కేవలం 5 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలిని ఏయూ సీఎస్ఈ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్-3, యూనిట్-4 కలిసి 'మేరా మాటి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వర్సిటీ డీన్లు, హెచ్ఓడీలు, వాలీంటర్లు మొక్కలు నాటి నీరు పోశారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డీన్ విష్ణుమూర్తి, అడ్డిషన్స్ డీన్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావులు విచ్చేసి ఏయూ మైదానంలో పలుచోట్ల మొక్కలు నాటారు. మొక్కలను పెంచి పచ్చధనం పెంపొందించడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చుని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ, ఎన్ఎస్ఎస్ యూనిట్-3, 4 పీఓలు ఎం.మధుకర్, జి.కిరణ్‌కు మార్, వాలీంటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగవైకల్యం ఉందన్న భావనను మనస్సులో నుంచి తొలగించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19, ప్రభాతవార్త : అంగవైకల్యం ఉందన్న భావనను మనస్సుల్లో నుంచి తొలగించాలని, విజయాలను సాధించాలని దివ్యాంగులకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని మోటరైజ్డ్ వెహికిల్స్, బ్యాటరీ వీల్ చైర్స్, ల్యాప్‌ట్యాప్స్, స్మార్ట్‌ఫోన్స్‌ను అర్హులైన 17మందికి మంత్రి మల్లారెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డిలు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని విజయాలు సాధించాలన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన పనులు

ఘట్‌కేసర్, ఆగస్టు 19, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో కరెంట్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 14వ వార్డులో శనివారం ఆయన స్థానిక కౌన్సిలర్ బండారి వసంత శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి కరెంట్ పనులను పర్యవేక్షించారు. అవసరమైన చోట్ల ఇంటర్‌పోల్స్ వేయించి పాత ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్నామని వారు తెలిపారు. కొత్త స్తంభాల ఏర్పాటుకు యంత్రంతో గుంతలు తీసే పనులను వారు పరిశీలించారు. ఇళ్లపై నుంచ వెళ్లే విద్యుత్ తీగలను సరి చేసి ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది సహకారంతో తగిన నివారణ చర్యలు తీసుకుంటునా న్నమని పేర్కొన్నారు. లోఓల్టేజీ సమస్య రాకుండా లైన్లు కన్వర్షన్ చేసి అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించేందుకు అధికారులతో చర్చిస్తామని తెలిపారు. మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులు, నాయకులు బండారి మహేశ్‌గౌడ్, పల్లె విజయ్‌గౌడ్, పల్లె సదాశివుడుగౌడ్,సిబ్బంది ఉన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, KSHAMA SUDHIRRAO PATIL R/o H.No.15-6-160, Kolsawadi, Begum Bazar, Hyd, After Marriage my Name Changed as "KSHAMA NAIK W/o PRASAD PURUSHOTTAM NAIK".

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
మల్కాజ్‌గిరి సర్కిల్-28
GHMC

నిట్ సం.25/EE-28/SBZ/GHMC/2023-24

పనిపేరు: నిర్వహణ పనులు ఇతరములు-09. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 157.35. బిడ్ దాఖలుకు ప్రారంభ/ముగింపు తేదీలు, సమయం: 17.08.2023 మ.3.00గం. 24.08.2023 మ.3.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 9154796465. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ సం.28, GHMC.

DIPR.No.5562-PP/CL/Advt/1/2023-24 తేదీ: 19.08.2023



**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Mr.Tejavath Avinash, son of Mr.Tejavath Desha, aged about 23 years, Occ: Business, R/o.1-6-78, Street no.8, G.G.Nagar, Habsiguda, Hyderabad, Telangana. My client is the owner of Plot No.31, in survey No.21, 22, 24, admeasuring 200 Sq.Yds., situated at Munganoor Village, Hayathnagar Mandal, Injapur Grampanchayath, Ranga Reddy District, having purchased the same from Mr.P.Venugopal Reddy vide a Sale Deed registered as document No. 4339/2023, dt.26.04.2023. My client submits that while travelling from Munganoor to his residence my client has lost the cover carrying original link Sale deed bearing document No.3870/1994 dt. dt. 21.03.1994 in favour of Mr.M.Venkat Reddy.

If any person/persons, has found and deals with the above said property in leu of the lost of original link document or finds/has found the said documents or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

Mr.J.Madhu
Advocate,
Opp. Secunderabad Nursing Home Hospital, West Marredpally, Secunderabad - 500026
Mobile - 9701491434



**PUBLIC NOTICE**

My client is intending to purchase and entered into an agreement of sale in respect of under mentioned schedule of property situated at Miyapur, Serilingampally Mandal, from its absolute owner and possessor, Muthi reddy Ramchandra Reddy, S/o. Muthi reddy Linga Reddy, aged about 40 years, Occupation: Business, R/o. H.No.1-1, Veenavanka, Ghanmukla, Karimnagar, Telangana – 505 502.

SCHEDULE OF PROPERTY

ALL THAT property in the Flat No. 40 - A admeasuring 480 Sft. bearing Municipal No. 10 – 9/40A along with undivided share of land admeasuring 17.10 Sq. yards or 14.30 Sq. mtrs, in Sy. No. 50 situated at 'JANAPRIYA APARTMENTS' 1st Phase, IX Block, Miyapur Village, Serilingampally Mandal, Hyderabad – 500 049, and bounded as follows: NORTH : Flat No. 42B SOUTH : Flat No. 40B. EAST : Open to Sky . WEST : Corridor & Open to Sky. In case anybody has got any right or claim or objection/s or whatsoever nature over the said property to the proposed sale transaction of my client, they may contact the undersigned at the below mentioned address with their claim/objections if any with supporting documents within 7 days from today, failing which the transaction would be concluded. Any claim/s or objection/s thereafter shall not be binding on my client.

Sd/- KODAMAGUNDLA RAVI KUMAR, M.A., LL.M.,
P.G.Dip in IR&PM, P.G.Dip in Cyber Laws Advocate- High Courts of TS & A.P. Flat No. 123/P1, Mega Hills Apartments,Miyapur, R.R.District, Telangana – 500 049.
Cell : 9848165433.
www.cyberadvocate.com



**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.No. 1402 of 2023**

Between:
**Canara Bank**, Kachiguda Branch, Hyderabad ...Plaintiff
And
**M/s Chitra Selections** ...Defendant

To,
M/s Chitra Selections, Represented by its sole Proprietor Sri Vinodray Kurji Bhai Akbari S/o Kurji Bhai Akbari, aged about 51 years, Occ: Business, R/o H.No.4-4-138/29, Sri Gopal Market, Sultan Bazar, Circle-7, Hyderabad-500095. Ph No: 7095682643.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.12,94,488/-** together with costs and future interest. You are hereby summoned to appar before the Hon'ble Court in person on the **06th September, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/- N. VENUGOPALA RAO
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad. Cell: 98492 64568.



**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.No. 3125 of 2022**

Between:
**Canara Bank**, R.K.Muth Branch, Hyderabad ...Plaintiff
And
**Smt. K. Anitha and others** ...Defendant 1 to 4

To,
1) **Smt. K. Anitha** W/o Late K. Shankar, aged about 49 years, Occ: House Wife, R/o H.No.18-7-739/38/1/A, Ward No.18, Circle II, Sri Ram Nagar, Gowlipura, Hyderabad. Ph No: 9347282465.
2) **Sri K. Naresh** S/o Late K. Shankar, aged about 30 years, Occ: Busniess, R/o H.No.18-7-739/38/1/A, Ward No.18, Circle II, Sri Ram Nagar, Gowlipura, Hyderabad.
3) **Sri K. Sravanthi** D/o Late K. Shankar, aged about 31 years, Occ: Business, R/o H.No.18-7-739/38/1/A, Ward No.18, Circle II, Sri Ram Nagar, Gowlipura, Hyderabad.
4) **Ms. K. Swetha** D/o Late K. Shankar, aged about 27 years, Occ: Business, R/o H.No.18-7-739/38/1/A, Ward No.18, Circle II, Sri Ram Nagar, Gowlipura, Hyderabad.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.3,04,834/-** together with costs and future interest. You are hereby summoned to appar before the Hon'ble Court in person on the **06th September, 2023,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/- N. VENUGOPALA RAO
Advocate
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad. Cell: 98492 64568.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం అర్చన నృత్యానికేతన్ గురువు అర్చన శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గణేశా, పంచరత్న, బ్రహ్మాంజలి, గోవిందా, గోవిందా, రామాయణ శబ్దం, భో శంభో, నీలమేఘ శరీర, జావళి, ధనశ్రీ, తిల్లాన తదితర అంశాలను కళాకారులు అర్చన, ఆద్య, అరోహి, వైష్ణవి, జశిత, స్నిగద్దద, సహస్ర, ఐశ్వర్య, కీర్తన తదితరులు ప్రదర్శించారు. నాట్య గురువు డా.విజయ్‌పాల్ పత్లోత్, వైఎస్ఆర్ మూర్తి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను సత్కరించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి

**మలక్‌పేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని హైదరాబాద్ జిల్లా సైన్స్ అధికారి ధర్మేంద్ర పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ అవార్డు కోసం విద్యార్థులను ఎంపిక చేసేందుకు మలక్‌పేట్‌లోని డాన్ హైస్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు మేధోశక్తిని ఉపయోగించి వినూత్నతరహాలో సమాజానికి ఉపయోగపడే విధం గా, ప్రయోగాత్మకమైన సాంకేతికతను నిరూపించడానికి తమ ప్రాజెక్టులతో అభ్యాసాలు చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు జంట నగరాలలోని ప్రతి పాఠశాలనుంచి 5గురిని ఎంపిక చేసి, ఆయా పాఠశాలల యాజమాన్యాలు అధికారిక వెబ్‌సైట్‌లో వారి పేర్లను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం దేశంలోని అన్ని గుర్తింపు పొందిన ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్సీ బిలోరియా, డాక్టర్ గులాం అబ్బాస్ అహ్మద్, షఫీవుల్లా ఫిరాసత్, డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం, విద్యావేత్త చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన పేర్కొన్నారు. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల హెచ్‌ఎం, తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో దేవసేన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పై మంచి ఆలోచనతో ముందుకు రావాలని సూచించారు. అనంతరం కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను దేవసేన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కర్మన్‌ఘాట్ టెంపుల్ డైరెక్టర్‌గా మేకల యాదగిరి

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** చారిత్రక కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ (శ్రీ ధాన్యాంజనేయ స్వామి దేవస్థానం) పాలక మండలిలో ధర్మకర్తగా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 16వ డివిజన్ సాయికృపానగర్‌కు చెందిన మేకల యాదగిరి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వద్దకు తరలివెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కుషాయిగూడ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** జీహెచ్‌ఎంసీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని పత్తి కుమార్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ధర్నాకు శనివారం బి బ్లాక్ అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డితోపాటు పత్తి కుమార్ మద్దతు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన మాట తప్పారన్నారు. ఉద్యోగుల అభ్యున్నతికోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్సీ నిధులతో బోర్ మంజూరు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కొత్తపేట న్యూమారుతి నగర్ సంక్షేమ సంఘం పార్కులో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా నిధులతో బోర్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా కాలనీవాసులు ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తుందని ప్రభుత్వం దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యూమారుతినగర్ వార్డ్ మెంబర్ డాక్టర్ బి.విజయరంగా, చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్, కృష్ణమూర్తి, బొగ్గరపు శరత్‌చంద్ర, బొగ్గరపు వరుణ్‌చంద్ర, కోతి నర్సిరెడ్డి, బొగ్గర వెంకటేష్, దండు నిరంజన్, తిరుమల్‌రెడ్డి, అంజయ్య, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు భృతి చెల్లించాలి : పవన్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎన్.పవన్ డిమాండ్ చేశారు. యువతకు నిరుద్యోగ భృతి చెల్లించాలని సరూర్‌నగర్ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని బీజేవైఎం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది యేళ్లుగా సిఎం కేసీఆర్ నిరుద్యోగ యువతను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని, యువకులకు ఉద్యోగాలివ్వకుండా వారి జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని మండిపడ్డారు. కేసీఆర్ స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో వెంటనే నిరుద్యోగ భృతిని చెల్లించాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ఎస్.అనిల్ కుమార్, జి.నవీన్‌కుమార్, ఎం.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ప్రీ ప్రైమరీలో కనుల పండువగా ఫ్రూట్స్ డే

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** జిల్లెలగూడలోని లార్డ్స్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో శనివారం ఫ్రూట్స్ డే కార్యక్రమం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా చక్కని ఆరోగ్యానికి దోహదపడే వివిధ రకాల పండ్ల వేషధారలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పండ్లను భుజించడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో డీన్ సతీష్, ప్రిన్సిపాళ్లు సంతోష్, శ్రీనివాస్, ఇంచార్జి రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బలవర్ధకమైన పోషక ఆహారం

**హయత్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అంగన్‌వాడీల ద్వారా అందించే పోషక ఆహారాన్ని తీసుకోవడంద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ పాశం అర్చన అన్నారు. ఆర్.కె.నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె శనివారం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గుడ్లు, పోషకాహారాన్ని అందిస్తోందన్నారు. సదరు పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు శారీరకంగా దృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్ మమత, అంగన్‌వాడీ టీచర్ వాణి, షమీనా పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం : మైనంపల్లి



బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వరనగర్‌లో రూ. 50 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలు తనపై పెట్టకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోసం నిరతంరం పాటు పడతానన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య,ఏఈ దివ్య జ్యోతి, సీనియర్ నాయకుడు మేకల రామూయాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ నరేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణే తమ లక్ష్యం



స్టేడియం స్థలాన్ని సందర్శించిన తాసిల్దార్ మతిన్, డిప్యూటీ రాజేందర్

**కుషాయిగూడ, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడమే తమ లక్ష్యమని కాప్రా మండల తహసిల్దార్ ఎస్.ఏ.మతిన్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని 199/1 సర్వే నెంబర్‌లో గల స్టేడియానికి కేటాయించిన ప్రభుత్వ స్థలం గత కొన్ని సంవత్సరాలుగా కొందరి కబంధహస్తాలలో చిక్కుకొని కోర్టులో ఉన్న వివాదం ఎట్టకేలకు ప్రభుత్వానికి చెందిన స్టేడియం స్థలమని కోర్టు ఉత్తర్వులు జారీ చేస్తూ తీర్పు చెప్పడంతో ఈ స్థలాన్ని కాపాడేందుకు తహసిల్దార్ మతిన్ తన సిబ్బందితో కలిసి స్టేడియం స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసే పనిలో ఉంటే ప్రజలు బాధ్యతగా తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా జిహెచ్‌ఎంసి వారు వెంటనే ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పరిరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కే.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ కిరణ్‌కుమార్ తెలిపారు. ఉప్పల్ శ్రీ కృష్ణ, మెట్రో ఫీడర్ పరిధిలోని లక్ష్మీనారాయణకాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీ, ఐడిఏ ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, అదే విధంగా ఐడిఏ పెర్రో కాస్ట్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు



ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**రామంతాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఈపాస్ సహకారంతో రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కిడ్స్ కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాంత్ సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. పేద విద్యార్థులకు తమ వంతు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పాస్ డైరెక్టర్ శాంతికుమార్, జాన్, లావణ్య, ఉపాకర్, శ్రీకాంత్, హెచ్‌ఎం సాంబయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేలాది సైన్యంతో తిరగబడిన సర్దార్ సర్వాయి పాపన్న: యశ్పాల్‌గౌడ్



సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాంలో కాటా అశోక్‌గౌడ్, యశ్పాల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు కొత్తపేట గ్రామంలోని శ్రీనివాస్ ఫంక్షన్‌హాల్ దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోల్గం యశ్పాల్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చి సుమారు 3 వేల మంది సైన్యంతో తిరుగుబాటు చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటదాసుగౌడ్, మాజీ అధ్యక్షుడు కాట అశోక్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, రాజేందర్, లింగాల నర్సింగ్ గౌడ్, వెంకటేష్‌గౌడ్,రాధిక, రామేశ్వర్‌గౌడ్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : ఎసిపి శ్యాంసుందర్



వార్డెన్లతో సమావేశం నిర్వహిస్తున్న ఎసిపి శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

**మలక్‌పేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మలక్‌పేట ఎసిపి శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని హాస్టల్ వార్డెన్లతో వారు సమావేశాన్ని నిర్వహించి సిసి కెమెరాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుకోసం ముందుకు రావాలన్నారు. నేరాల అదుపులో సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఐ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి : మంత్రి సబితారెడ్డి



జిల్లెలగూడ కాలనీల్లో శంకుస్థాపనలు చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్‌ల సహకారం ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ జిల్లెలగూడలోని పలు కాలనీల్లో రూ.66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణపు పనులకు ఆమె శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో దీర్ఘకాల సమస్యల పరిష్కారం, అభివృద్ధికి సిఎం విడుదల చేసిన కోట్లాది రూపాయల నిధులతో పనులు జరిపిస్తున్నామని తెలిపారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌కు సిఎం ప్రకటించిన రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ వాణిరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, ఉయ్యాల నవీన్‌గౌడ్, సుర్వి లతశేఖర్‌గౌడ్, మేకల రవీందర్‌రెడ్డి, బెడదల సురేందర్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అసంతృప్తితో ఉన్న దశరథతో కార్తీక్‌రెడ్డి భేటీ

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సిద్దాల దశరథతో శనివారం బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి భేటీ అయ్యారు. 2020లో జరిగిన మీర్‌పేట్ కార్పొరేషన్ ఎన్నికల ప్పటి నుండి మనస్థాపంతో ఉన్న దశరథ పార్టీ కార్యకలాపాలకు, మంత్రి ప్రోగ్రాంలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో స్పందించిన కార్తీక్‌రెడ్డి శనివారం మాజీ ఎంపిటిసి తీగల నితీష్‌రెడ్డి నివాసంలో బొబ్బిలి కిరణ్‌గౌడ్‌లతో కలిసి దశరథతో భేటీ అయ్యారు. ఈ మేరకు ఆయన దశరథతో ఏ పార్టీలో చేరవద్దనీ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాలని, గతంలో జరిగిన విషయాలను మనస్సులో పెట్టుకోవద్దనీ వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మంత్రి ఆదేశాలతోనే తాను భేటీ అయ్యాయనీ త్వరలో మంత్రి కూడా మాట్లాడుతారని దశరథకు తెలిపారు. పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామని హామీనిచ్చారు. అయితే కార్తీక్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నచ్చజెప్పడంతో దశరథ మెత్తపడినట్లు తెలిసింది.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**మలక్‌పేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జయంత్ పేర్కొన్నారు. మలక్‌పేటలో 5కె మారథాన్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల లిస్టులో నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్లుగా నమోదు కోసం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్‌వైజర్ గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత స్కూటీలు : రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టో ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తుందని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్ అల్మాస్‌గూడ కాలనీల్లో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోకు సంబంధించి కాంగ్రెస్ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన మహిళలకు ఉచిత స్కూటీ, వృద్ధులకు రూ.4 వేల పింఛన్లు ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యువజననాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, యాదయ్యగౌడ్, అనిల్‌కాంత్‌రెడ్డి, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వరుణ్, రామ్, సాయిచరణ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ హెల్త్ క్యాంపు ఏర్పాటు : ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ కోసం ఏర్పాటుచేసిన మొబైల్ హెల్త్ క్యాంపును డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ స్టాఫ్ సరితా, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్, కాలని అధ్యక్షుడు బ్రమ్మయ్య, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎసిపి వెంకన్ననాయక్‌ను కలిసిన సుందర్‌రెడ్డి



ఎసిపి వెంకన్ననాయక్‌కు పూల మొక్క అందజేస్తున్న సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ ఎసిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డి.వెంకన్ననాయక్‌ను శనివారం యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి శాలువా కప్పి సనా్మనించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ మద్దతు

**ఉప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** గ్రేటర్ పరిధిలో కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలని ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులకు వారు మద్దతు ప్రకటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గతంలో పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేస్తామని సిఎం కెసిఆర్ హామీ ఇచ్చారని, అనంతరం మాట తప్పి వారిని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.

## మృతుని కుటుంబానికి బిఎల్ఆర్ ట్రస్ట్ చేయూత

**రామంతాపూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ వాసవి నగర్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ గుంటి అనిల్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో బిఎల్ఆర్ ట్రస్ట్ చేయూత అందించింది. ఈ మేరకు శనివారం ట్రస్ట్ సభ్యులు సర్వ ఆనంద్, షేక్ చాంద్‌పాషా, మధు, హరి, ముత్యాల పాండు తదితరులు అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు బిఎల్ఆర్ ట్రస్ట్ తగు చేయూత అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**మన్సూరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మన్సూరాబాద్ డివిజన్‌లో ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సుమారు 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు గతంలో మంజూరు చేయడం జరిగిందని ఆ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ముందుగా త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో మిగతా పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఒక రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, ఈశ్వరమ్మయాదవ్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, నాయకులు జక్కిడి మల్లారెడ్డి, టంగుటూరి నాగరాజు, జగదీష్‌యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, మల్లీశ్వరి, రాంకోటి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కెసిఆర్ కృషి : గీత



సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

**ఉప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ తమ వంతు కృషి చేస్తున్నారని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు చిలుకానగర్ వార్డు కార్యాలయం వద్ద మైనార్టీ కార్పొరేషన్ లబ్దిదారులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గీత మాట్లాడుతూ మైనార్టీలకు రూ.లక్ష సహాయం అందజేస్తున్నారని, దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, డివిజన్ మైనార్టీఅధ్యక్షుడు అబ్బూబాయ్, మహమూద్, ఎం.డి.షఫీ, ఇస్మాయిల్, ఇబ్రహీం, సెహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ నేస్తం - కాంగ్రెస్ హస్తం అనే నినాదంతో వినాయకనగర్ డివిజన్‌లో పర్యటన : నందికంటి



కాలనీలో పర్యటిస్తూ కరపత్రాలు అందిస్తున్న నందికంటి శ్రీధర్ తదితరులు

**నేరెడ్‌మెట్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కాలనీ నేస్తం – కాంగ్రెస్ హస్తం అనే నినాదంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ లాల్వా నగర్‌నుండి జైన్ మందిర్, శివగౌరి ఎన్‌క్లేవ్, నవభారతి కాలనీ ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. అధికారంలో వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ రూ.5లక్షలకు పెంపు, రూ.500లకే సిలిండర్, 18యేళ్లు నిండిన ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్, రూ. 4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, గుత్తి రామ్‌చందర్, ఎంఆర్ శ్రీనివాస్, కీర్తి గణేష్, బాలక్రిష్ణ, అశోక్, హనుమంతు, సాయి, సంజీవ్, రెబ్బనాకు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం : మోజెస్



మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆహ్వానిస్తున్న డి.రాజేశ్వర్, మోజెస్

**సైదాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మొదటి ఛైర్మన్‌గా డి.రాజేశ్వర్‌ను నియమించడం హర్షణీయమని తెలంగాణా క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిమెల్లి మోజెస్ అన్నారు. ఈ నెల 24వ తేదీన జరిగే కార్పొరేషన్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని కోరుతూ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన రాజేశ్వర్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మోజెస్ మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి మొదటిసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి మేడి ఆనంద్, నల్గొండ జిల్లా సిసిటి ఛైర్మన్ పోకల అశోక్, ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులతో పెట్టుకుంటే కాలగర్భమే : దేప



సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి

**ఎల్.బి.నగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కార్మికులు, కర్షకులతో పెట్టుకుంటే కాలగర్భంలో కలిసిపోతారని డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం పారిశుద్ధ్య కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలుపుతూ శనివారం కాంగ్రెస్ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కోరికలు న్యాయమైనవని, కార్మికులు, కర్షకులు, కష్టజీవులు సమ్మెకు దిగితే ఎవరైనా దిగి రావాల్సిందే అని, వారితో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించలేకపోయాయన్నారు. జిహెచ్ఎంసి కార్మికులను వెంటనే ప్రభుత్వంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త మనోహర్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావు, నల్లెంకి ధనరాజుగౌడ్,తలాటి రమేష్‌నేత, శంకర్‌యాదవ్, బొక్క భూపాల్‌రెడ్డి, మహమ్మద్‌గుల్షాన్, ఇమ్రాన్‌అలీ, కళ్యాణ్‌యాదవ్, సంతోష్, అరుణ, సుశీల, రవళి పాల్గొన్నారు.